జోకోబాసన * ప్రేమోపాసన

ఇహ లోకంలో ఒక వూళ్ళో మీ కాలేజీ హాస్టలు పన్నెండో నెంబరు రూములోంచి, నిప్పుప్రాతో కూడిన మూడుబారల మూల్గు వచ్చింది.

"ప్చ్" అంటూ కుర్చీలో నిటారుగా కూర్చోలేక శేషగిరి వెనక్కి వాలిపోయాడు.

"అల రాముడు ఏకపత్నీవ్రతుడెందుకు అయ్యాడో మీకు తెలునటోయ్ ఆచారీ" అన్నాడు పాపరావు చదువుతున్న నవలని ఒళ్ళో పడేసుకుంటూ!

"నాకు తెలీదు. నాపేరు ఆచారికాదు. నువ్వు చెప్పనక్కరలేదు—నా బాధ. మీకు—నీకేకాదు ఈ ఇహలోకంలో ఎవ్వరికీ తెలీదు—ప్చ్—ప్చ్" అన్నాడు శేషగిరి కుర్చీలో యింకొంచెం వెనక్కి వాలిపోతూ.

వికసిత, స్మితవదనుడై, పాపారావు నోరు తెరిచి మాట్లాడేలంతలో, వరండాలో—"సిగరెట్స్లెచ్చ్" అన్న కేక వినపడింది. వెనువెంట ఆ కేక వేసినవారు అదే రూములోకి వచ్చేశాడు. "నాకోచ్ఛ్" అన్నాడు పాపారావు రివ్వునలేచి నించుంటూ.

"నీ ముఖం—అర్భకుడా, నేననేది సిగరెట్స్లు నా కివరిస్తారోచ్ఛ్ అని—కూర్చో కూర్చో" అంటూ నరసింహం పాపారావుని యథాస్థానంలోకి నెట్టి, తను పెట్టెమీద కూర్చున్నాడు. కూర్చుంటూ, "అవునూ—నేనూళ్ళో లేకుండా చూసి, శేషగిరికి, సంపతం తగిలిందట్నే—" అన్నాడు.

శేషగిరి నిట్టూర్పు వదిలాడు.

"రెండుంపావు మూరలు" అన్నాడు నరసింహం వెంటనే.

"ఛీ—ఛాదస్తుడా—వేళాకోళానికి, వేళాపాళాలేదు. వాడు వో మూల చస్తూవుంటే" అంటూ పాపారావు మందలించాడు.

"ఆ—క్షంతవ్యుణ్ణి—అసలేం జరిగింది" అన్నాడు నరసింహం.

"నలవరంలేదూ, తీవరంలేదు—వె(ర్రి వెధవాయ్, లవ్—అన్స్టోరీ—ప్రథమాంకంలో వున్నాడంతే—" అన్నాడు పాపారావు తన జేబులోంచి సిగరెట్టు బయటికి తీస్తూ.

"హలాగా! అవ్వా! ఎవ్వర్నీ—" అంటూ నరసింహం ఛటిక్కున ఆ సిగరెట్టు లాక్కుని, "అ—లవ్వాన్నావుకదూ—ఎవర్నన్నావ్" అన్నాడు అగ్గిపెట్టె వెతుకుతూ.

"జడ్డి వెధవ" అన్నాడు పాపారావు విసుగ్గా.

"ఓయ్—జడ్డి వెధవనా—వీడు ప్రేమించింది—పోన్లే" అంటూ నరసింహం—గూట్లోవున్న అగ్గిపెట్టె, దాని పక్కనున్న చిల్లర డబ్బులూ స్వాధీనపరచుకున్నాడు.

"ఛీ. లక్ష్మీదేవి(నా" అన్నాడు శేషగిరి.

నరసింహం ఎగిరి, అదిరిపడ్డాడు. "ఏప్టీ—సాక్షాత్తూ లక్ష్మీదేవినే" అన్నాడు కిందపడ్డ సిగరెట్టు తీసుకుంటూ.

"హావును" అన్నాడు శేషగిరి.

"ఆఘోరించావులే—ఆ పిల్ల జేరి మూణ్ణాళ్ళ్ళ పొద్దుంటులే, యిదేం జబ్బు నీకూ!—నీ పేరు అలవ్యంగా ప్రేమించిన అమాయక భగ్నప్రేమికుల జాబితాలో అట్టడుగున వస్తుంది" అన్నాడు సిగరెట్టు పొగ వదులుతూ.

"నాకు—చకాబికీ ప్రేమించడాలు కుదర్వు—ఎంచి, యోచించి, ఆలోచించి, విచారించి. . . ."

"సర్లే—అన్ని చేస్తే చేశావ్‌గానీ, విచారించక" అన్నాడు పాపారావు అడ్డొస్తూ.

"—విను-మొన్న శనివారం—ఆమె తలంటుకుని లేత గులాబీరంగుచీరా, అదేరంగు రవికా, ప్ఫ్ఫ్—ఫ్ అనాడు సరిగ్గా చూశాను—."

"—అంతే ప్రేమించావు"

"అవునుగాని, నర్రీ—యింకా ఎవరైనా నా లక్ష్మీదేవిని ప్రేమించారా—చెప్పరా—ఇందాక గూట్లోంచి తీసుకున్న డబ్బులు అచ్చంగా తీసుకోలే—ఏం—" అన్నాడు శేషగిరి కుర్చీలోంచి లేచి నరసింహం దగ్గిర కెళుతూ.

"బావుంది—గూడు నీదిగానీ, డబ్బులు నీవని అజ ఏవుంది. నావే—నావి నా కివ్వటం గొప్పేనా, పోన్లే—విషయం చెప్తా నాగు" అంటూ తుర్రున పారిపోయి, సర్రున లిప్తలో ఓ పుస్తకంతో వచ్చాడు నరసింహం.

"నిన్ను తగలేసిరి" అన్నాడు పాపారావు విసుగ్గా. నరసింహం సిగ్గుతో, దాంతో వచ్చిన గర్వంతో సింహం అయిపోయి, నిభాయించుకుని, "ఆ—ఆట్టే పొగడకు. అసలే వానాకాలం—కాలుజార గలదు" అన్నాడు. వెనువెంట ఆ పుస్తకంలో పుటలు తిరగేస్తూ, "సుబ్బారావు—వీడు ఆమెని అందరి కన్నా ముందే ప్రేమించినా, వాళ్ళమేనమామ కూకలెయ్యడంవల్ల వూరుకున్నాడు—ప్రసాదరావు—వీడు తెగించి ప్రేమించినా, ఆ పిల్ల అన్నయ్యా అని పిలిచినందువల్ల అన్నయ్యగా మారిపోయాడు. ఇక—వెంక్రటావూ, ముకుందరావు, గోకర్ణ—గజకర్ణేశ్వరరావూ—వీళ్ళు" అంటూ అందరి వృత్తాంతాలూ చదివి, "ప్రస్తుతం నీకు విలను లేడు. ఆ—అన్నట్టు తొలి చూపెప్పుడు? మలి చూపెప్పుడు" అన్నాడు పుస్తకాన్ని మూసేస్తూ.

"తొలిచూపు తెలీదు—మలిచూపు మాత్రం మొన్న పొద్దున్న" అన్నాడు పాపారావు శేషగిరికి బదులు.

"ఏవన్నావ్—మొన్నా—అంటే శనివారంకదూ! ఆరోజు—లేత గులాబీచీర—అదే రంగు రవికా, వదులుపాటివంటి జడా—తలలో ఎర్రముద్ద మందారా—చేతిలో మూడు పుస్తకాలూ—చెవులకు బాతులూ—అవే — బాతుల్లాటి దుద్దులూ—" అన్నాడు, అదే పుస్తకంలో మరో పేజీ చూస్తూ.

"హావ్రనా" అన్నాడు శేషగిరి.

"హావునవును — భోజనానికి టైమయ్యింది—అవతల కాలేజీకి టైమవుతోంది" అన్నాడు నరసింహం లేచి నించుంటూ.

* * *

కాలేజీలో గంట గణగణగణలాడి, "విద్యార్థిలోకంలో పదికాని గడియారాలున్నవాళ్ళు—టైము సిద్ధుకొండోచ్" అంది. విద్యార్థిలోకం శిరసావహించింది. జనం కోలాహలంగా, వరద బాధితుల గుంపుల్లా, సంపూర్ణ యాత్రా స్పెషల్‌రైలు దిగిన భక్తబృందాల్లా, మొయ్యలేని శరీరాలతో, అంతకు మీసిపోని పుస్తకాల బరువులతో, లేని ఉత్సాహంతో చకచక తిరుగాడుతున్నారు.

జాకో బాసన
ప్రేమో పాసన

వెనుకచూపు ఎక్కువయిన కుర్రాళ్ళు—చూపు బొత్తిగా ముందులేక, ముందు నడుస్తూ, వెనక్కు చూస్తున్న మరోజత కాళ్ళను తొక్కేస్తూ, "సారీ" అనడానికి బదులు ఏవేవో వాడుక పదాలు అనేస్తున్నారు. అదే పనిచేస్తున్న ఆ ముందు జతకాళ్ళ వోనర్లు సమయోచితంగామాట్లాడడానికిబదులు "దాని కేంలెండి" లాటి మాటలు అంటూ, వెనక్కి, పక్కలకూ జాగ్రత్తగా చూసుకుంటూ పోతున్నారు.

ఇవన్నీ చూస్తున్న (ఆడ) లేడీ కన్నులు తమ జాతికళ్ళతో, అవే సంగతులు చెప్పుకుంటూ, రుమాళ్ళో, పైటచెంగులో, పెన్నులో, పెన్సిళ్ళో, ఏవీలేని వాళ్ళు చేతులో, అవీ దగ్గరసాలేనివాళ్ళు బాహాటంగావో నవ్వుకుంటూ పరస్పరం చేతులతో పొడుచుకుంటూ పోతున్నారు. ఇన్నిటినీ చూస్తూ, నడుస్తున్న వుపాధ్యాయులు, రాయ్యో, రప్పో తగిలి, తూలి పడిపోయి, నిభాయించుకుని, "అదేపాయె" అనుకుని పోతున్నారు.

"తిక్కనగారి పుస్తకాలు ఈ షాపులో చాలా ఉన్నాయి. ఎందుకిన్ని 'స్టాక్' చేస్తున్నారంటావ్?" అని అడిగాడు ఒక లఘాధికారి పుస్తకాలషాపుకి తనతోబాటు వచ్చిన రాజుగారితో.

"అంగడి యజమాని చుట్టమేమో!" అన్నాడు రాజుగారు.

కె. పద్మ (గుంటూరు)

ఇవన్నీ మనకెందుకులే, అన్నట్టుగా సైకిలు షెడ్డులో బల్లమీద వో విద్యార్థి కూర్చుని, వచ్చేపోయే జనాన్ని చూసుకుంటూ చడా మడా, ఏదో రాసిపారేస్తున్నాడు. అది చూస్తూ పక్కన నించున్న మరో వ్యక్తి, "ఏం ఉపయోగంరా నర్రీ" అన్నాడు రెపరెపలాడుతూ. నరసింహం నవ్వేశాడు. ఈలోగా శేషగిరి అపురావురుమంటూవచ్చి, "ఇవ్వాళే......" అన్నాడు నరసింహం చెయ్యి పైకి ఎత్తాడు. చేతిలో ఫీజు పడింది.

"నల్లశాటినుమీద—నీలం, ఎరుపూ, పువ్వుల పరికిణీ, నీలంక్రేపు జాకట్టూ, రెండు జడలూ, ఎడం జడలో వో మందార పువ్వూ—అకు చెప్పులూ, ఆరు పుస్తకాలూ అన్నట్టు వోణీ—గులాబిరంగు వోణీ—"

నరసింహం చెప్పినది వర్ణించుకుంటూ, "ఇప్పుడే వస్తా" అంటూ శేషగిరి వెళ్ళిపోయాడు. నరసింహం రాతలో పడిపోయాడు. మరో రెండు నిమిషాలు వోపికపట్టిన పాపారావు, "ఏరోయ్ గంటయి గంటన్నరయ్యింది—తెవిలిరా—" అన్నాడు నరసింహం జబ్బ పట్టుకుని గుంజాయిస్తూ. నరసింహం తొణకలేదు సరికదా, బెణకలేదు కూడా. తల ఎత్తకుండానే, "ఆహా! అయితే నువ్వెళ్ళు—అఖరునుంచి ఆరో బెంచీలో అటుపక్కగా కూర్చుని, నీ అట్టెండెన్సుతోపాటు, నాదీ పలికెయ్యి—నెంబరు తెలుసుగా—నా శృతి నాలుగున్నర—ఏం ఫో" అన్నాడు.

"ఆ—ఆ" అంటూ పాపారావు పరుగెట్టాడు.

* * * *

ఆ ఫలానా క్లాసులో వో మేష్టారు పాఠం చెప్పుకుపోతున్నాడు. "పర"ధ్యాహ్నంలోవున్న శేషగిరి ఎందుకో నవ్వుకున్నాడు. అంతలో వులిక్కిపడ్డాడు. వెనువెంట ఎగిరిపడుతూ, "కోడ్కోడ్కిడి" అంటూ గావుకేకలు వేశాడు. అతన్ని అనుసరించి, తోటి విద్యార్థులు "కోడి కోడో" అని బృందగానంపాడి, తమ ఐకమత్యాన్ని తెలియజేశారు.

"కోడేవిటోయ్" అన్నారు లెక్చరరుగారు.

"కోడికాదు—తేలు—తేలుసార్" అన్నాడో కుర్రారావు. ఈలోగా శేషగిరి గమ్మునలేచి, లక్ష్మీదేవి కాలుకి ఆరంగుళాల దూరంలోవున్న ఆతేలుమీద విరుచుకుపడ్డాడు. ఆడాళ్ళంతా పులోమని లేచి, వీరునివంక చూశారు. శేషగిరిలో వీర రక్తం విజృంభించింది. చట్టుమని ఆ తేలుని మట్టేశాడు.

"అబ్! జాగ్రత్త" అంది నేపథ్యం.

తేలుని తొక్కినవాడు తొక్కినట్టే, అట్టే వుండిపోయి, కాలు కదపలేక, వంగి తనకాలుకేసి చూసుకుని, "తేలుని తొక్కిన కాలుకి రక్తలేదు కదా, వంగిచూడా" లనుకున్నాడు బాధతో.

"తేలు కరిచిందేవిటోయ్!" అంటూ తేలు చావడం నిర్ధారణ చేసుకున్న లెక్చరరుగారు కుర్చీదిగారు. "హ్హా—తేలు కరుస్తుందేవిటి? కుడుతుందికానీ, హెహె హే" అన్నాడో కంఠారావు.

"కరవలేదండబ్బా" అన్నాడు శేషగిరి పళ్ళు బిగించి, బింకంగా వుండ ప్రయత్నిస్తూ. విషయపాకం గ్రహించిన పాపారావు సద్దుమణిగేలోగా, శేషగిరి రెక్క పుచ్చుకుని, పక్క ఖాళీ రూములోకి లాక్కుపోయాడు. అప్పుడే లోపలకు రాబోతున్న నరసింహం వాళ్ళని వెంబడించాడు.

* * *

"దున్నపోతుల్లా వున్నారు తేలుమంత్రం రాదర్రా" అన్నాడు శేషగిరి బాధగా కాలు జాడిస్తూ. నరసింహం "రాదు" అన్నాడు చప్పగా. ఈలోగా చిన్నప్పుడెప్పుడో నాయనమ్మ వైద్యం గుర్తొచ్చి—"హ—తెలిసెన్—గుడ్డ—పొగవేస్తే తగ్గుతుంది" అన్నాడు ఎగిరిగంతేస్తూ.

"రైట్—కానీ అవి ఏవీ" అన్నాడు పాపారావు చొక్కా చూసుకుంటూ.

"రుమాళ్ళు" అన్నాడు నరసింహం.

"తగలెట్టండి" అన్నాడు శేషగిరి విసుగ్గా.

"ఇక్కడ పెడితే—మనని కాలేజీ పెడుతుంది—అల్ల మైదానంలోకి రా" అంటూ పాపారావు రెక్క పట్టుకున్నాడు. మిగిలిన రెండో రెక్కా నరసింహం లంకించుకుని, యిద్దరూ కలిసి శేషగిరిని ఆ రూము

వెనకవక్క ఖాళీస్థలంలో జేర్చి, "హిగ" వేసి బాధ కొంచెం తగ్గిందనిపించారు. ఇంతలో గంట గణ గణ లాడింది. "జనవాక్య సేకరణ" అంటూ నరసింహం ఎగిరి గంతేసి పరిగెట్టుకెళ్ళి, వో పది నిముషాల్లో ఏడుపు ముఖంతో తిరిగొచ్చాడు.

"ఏమనుకుంటున్నార్రా, నర్రీ" అన్నాడు శేషగిరి అంత బాధలోనూ, బాధగా.

"మగా—ఆడా"

"ఆడ—మగందుకు మనకి?" అన్నాడు పాపారావు.

"హు—ఏమని చెప్పను—మా బాగా అయ్యింది. గొప్పగా తొక్కేశాడయ్యా—అంది మీ మందారం—' అని కొంచెం గుటకేసి, "ఆ చివర నాలుగక్షరాలూ నా సొంతంలే" అన్నాడు నరసింహం. శేషగిరికి అంప కంపాలతో కోపంవచ్చి, "ఏడిసిం" దాకా అనేసి, తప్పు గ్రహించి, నాలిక కొరుక్కుని జంటగా బాధ పడ్డాడు.

"హావును—తేలు కుట్టినందువల్ల మనం — అంటే—నువ్వు వెళ్ళిపోయావనీ, మేం నీవెంట వెళ్ళామనీ అడాళ్ళిప్రాయం" అన్నాడు నరసింహం.

"హోయ్ హోయ్—అయితే వచ్చే క్లాసులో మన ముగ్గురం ముందు బెంచీలో కూర్చోవాలి" అంటూ తీర్మానించాడు పాపారావు.

* * *

వచ్చే క్లాసు రానే వచ్చింది. బ్యాంకింగ్ లెక్చరరు గారు తన విద్యుక్తధర్మాన్ని కుర్రాళ్ళమీద పోసి, తలంటుతూ, యింతలో ముందు బెంచీలో కూర్చున్న మూడు ముఖాల్నీచూసి, ముచ్చట పడబోయి, అంతలో ఆ ముఖాల్లో ఒక ముఖం—తన ముఖం చూడ్డానికి బదులు మరో ముఖంవంక చూడ్డం చూసి, ముఖం మాడ్చుకుని, ఆ ముఖాన్ని "వెధవ ముఖం" అని తిట్టుకుని, సరిపెట్టుకుని, పాఠం చెప్పే ప్రయత్నంలోకి వచ్చి, గతవాక్యం మర్చిపోయి, "ఆ—ఎంతవరకు జెప్పా" అన్నారు.

"అందుకని ధర విపరీతంగా పడినంతవరకూ సార్" అన్నాడో సువిశాలకర్ణుడు.

"అవును—పడింది—ఏవిటి పడింది" అని ఆయన తర్కించుకుని, దాన్నే ప్రశ్నగా మార్చి, "ఏయ్, డబ్బై ఏడూ, ఏవిటి పడింది" అన్నారు కచ్చిగా. "పర"—ధ్యాన్నంలోవున్న ఆ ఏడు—తన పక్కనున్న పాపారావు విదిలింపుతో ఎగిరి నించుంటూ—"మందా" అని అరిచి, అంతలోనే, నోరు జారిన వైనాన్ని గుర్తించి, గమ్మునవోరు నొక్కేసుకున్నాడు. లక్ష్మీదేవి ఎడంచెయ్యి అనుకోకుండా తల వెనుక భాగంలో తడివిచూసి, "మందా లేదు. పడిపోయింది' అని తేల్చుకుని, ముందు కొచ్చేసింది. "హోరి వీడి దుంపతెగా" అనుకుంది ఆమె మనస్సు.

ఈలోగా, విషయార్థం గ్రహించిన కుర్రాళ్ళు విరివిగా, సంత సంబరంలా ఆనందంతో గోల చేశారు. "మందా ఏవిటి" అంటూ వేలెడు లెక్చరరు గారూ, బారెడుసాగి, ఆలోగా విషయాన్ని పసిగట్టి—"వాన్సెన్సు—ఇన్ డిసిప్లిన్—యూ—నా క్లాసులోంచి గెటవుట్—క్విక్—మీ రిద్దరూ—మీ ముగ్గురూ—వో—మొత్తం బెంచీ అంతా—" అంటూ తన కోపాన్ని పదిమంది పెట్టు పెంచుకున్నారు. వచ్చిన ఛాన్సు వదులుకోడం మంచిదికాదని గ్రహించిన ఆ పదిమంది కుర్రాళ్ళు ఆనందంతో పులోమంటూ లేచారు. క్లాసులో కూర్చోలేక బాధ పడుతున్న మరో అయిదారుగురు విద్యార్థులు కూడా ఆ గుంపులోజేరి, సంఘీభావమే బలము అని తేల్చారు. ఇది చూసి, వెనక బెంచీల్లో నిద్రపోతున్న కుర్రాళ్ళు "బెల్లయ్యింది గావోల్ను" అనుకుని, ఆవులించుకుంటూ, పుస్తకాలు పుచ్చుకుని వినమ్రులై తల వంచుకుని, సాగిపోసాగారు. "వ్హాట్—ఏవిటిది", అని ముమ్మారు ప్రశ్న వేసుకున్న మేష్టారు అప్పుడే గడపదాటుతున్న వో కుర్రాణ్ని వుద్దేశించి—"ఎక్కడికి" అని కేకేసారు.

"హే—బెల్లయ్యింది స్సార్—స్సామచంద్రా" అని కుర్రాడు ఆవులించుకుంటూ వెనక్కి చూడకుండా, ధీరోదాత్త నాయకుడిలా వెళ్ళిపోయాడు. లెక్చరరుగారు మూడోసారి హడలిపోయారు. ముందు బెంచీల్లో కూర్చుని, చాలా శ్రద్ధగా పాఠం విన బూనిన కుర్రాళ్ళు, తమ తదేక ధ్యానంలో బెల్లు విన పడలేదని తలచి, పుస్తకాలు తీసుకుని, లేచి నిలబడ్డారు. ఇదివరకే లేచి నిలవడ్డ లెక్చరరుగారు—"రైట్—మీరు వెళ్ళచ్చు" అంటూ తన గడియారం సరిదిద్దుకోపోయాడు. గది ఖాళీ అయిన ఉత్తర క్షణంలో గంట గణగణలాడింది. నాలుగో సారి హడలిన లెక్చరరుగారు ఖాళీ బల్లలను చూసి, "ఐ సీ" అని తల పంకించుకున్నారు.

"మా వాడికి త్ర్యంబకరావు అని పేరు పెడ్దామనుకున్నాం కాని, మా ఆవిడ ఆ పేరు నోరు తిరగదని, కార్తవీర్యార్జునరావు అని మార్చేసింది." అన్నాడు శంతనరావుగారు స్నేహితులతో.

నాగార్జునరావు (మద్రాసు)

* * *

ఆవాడు సాయంత్రమే — నరసింహం—లక్ష్మీ దేవి తాలూకు సంపూర్ణ భోగట్టా, పరిపూర్ణ విలాసమూ, సమాచారమూ తెలుసుకొచ్చి శేషగిరికి చెప్పి, తన శ్రమఫలంకింద ఓ అయిదు రూపాయలు జమ కట్టించుకున్నాడు.

"మణ్యం మేష్టారివాటాలోనా — వాళ్ళున్నది" అన్నాడు శేషగిరి అంతా విని.

"హావునా—అయితే గట్టి చిక్కే" అన్నాడు పాపారావు.

"ఓ పని చెయ్యండి" అన్నాడు నరసింహం.

"ఏవిటి? నీ కో రూపాయివ్వడమేనా" అన్నాడు శేషగిరి విసుగ్గా.

"ఓ—యిస్తానంటే వద్దనను. రేపు ఏకంగా రెండు రూపాయ లిద్దువుగానిలే — కాని నువ్వు రేపటినుంచీ—మణ్యంగారివద్ద ఉదయం—ఆరూ—టూ—ఏడు ప్రయివేటుకి చేరు—మీ మందార అదే లక్ష్మీదేవి కూడా అదే టయిముకి వస్తుందిలే" అన్నాడు నరసింహం.

"హా—మణ్యంగారు అంత తొందరగా చేర్చుకోరు" అన్నాడు పాపారావు అడ్డొస్తూ. నరసింహం తల పంకించాడు.

"అయితే, ఈలోగా ఆయనకి రోజూకి అయిదారు నమస్కారాలు చొప్పున తగల్నెయ్యి. దార్లోకి వస్తాడు" అంటూ సలహా యిచ్చాడు నరసింహం.

* * *

నరసింహోపదేశానుసారం శేషగిరి ఎగబడి మణ్యం గారికి, దఫ దఫాలుగా వూపిరి సలుపకుండా నమస్కారాలు పెట్టసాగాడు. వారం తిరిగేసరికల్లా "ఏవోయ్! బాగా చదువుతున్నావా!" అని మణ్యం మేష్టారి చేత అనిపించుకునేవరకూ వచ్చాడు. (అదృష్టం కొద్దీ) ఒకనాడాయనవద్ద చిల్లరలేకపోయేసరికి, చంగున గంతేస్తూ, శేషగిరి రిక్షావాడికి పావలా యిచ్చి, అది తిరిగి మణ్యంగారివద్ద పుచ్చుకోక, వాడికగా బియ్యం కొలిచిన యినపసేరులా తళతళా మెరవసాగాడు.

* * *

ఆరోజు మరీ మంచిదవడంవల్ల శేషగిరి ప్రయివేటులో చేరాడు. అదృష్టంకొద్దీ అనుకున్నవేళ లోనే కుదిరింది. రోజులుదొర్లినకొద్దీ అత్యధికానందోత్సాహాల డోలికల్లో తేలుతూ, మరీ తెల్లవారు జామునలేచి, స్నానాదులు ముగించుకుని పరుగున 'మణ్యం' గారింటికి వెళ్ళి, టైము అయ్యేదాకా దిక్కులు చూస్తూ కూర్చోడం అలవర్చుకొన్నాడు. అలా, రివాజుగా వెళ్ళి, ఒక రోజున పక్కవాటాకేసి చూస్తూ, "మే" అంటూ మేష్టారి తలుపుతట్టాడు. తీమున్న తలుపు తెరుచుకుంది. ఉలిక్కిపడి, యింకో సారి "మే" అనబోయి, శేషగిరి అట్టే వుండిపోయాడు. ఎదురుగా చాపమీద కూర్చుని, చదువుకుంటున్న లక్ష్మీదేవిని "క్రేసేవ్వా"తో చూసి, "నా జన్మ తరించింది" అని మహా సంబరపడ్డాడు. ఈలోగా, నరవాసన పసిగట్టిన లక్ష్మీదేవి, తలెత్తి చూసి, శేషగిరి వైఖరి చూసి, ఫక్కున నవ్వబోయి, గమ్మున మూతి బిడాయించుకుంది. అప్పుడే 'ఇహలోకం' లోకి వచ్చిన శేషగిరి, "యిక కూర్చోవచ్చు" అనుకుంటూ చాపమీద కూర్చోబోయి, తిన్నగా కూర్చోడంరాక, పేరుకేగిన సిగ్గు నణుచుకుంటూ, చాపంతా వదిలి, వోమూల ఒదిగి కూర్చున్నాడు. అది చూసిన లక్ష్మీదేవి చెంపలు ఎరుపెక్కాయి. శేషగిరి గుండెల్ని ఎగసందోసుకుంటూ, "ఆహా" అనుకున్నాడు. ఇంతలో మరో గాజుల కంఠం తలుపు దగ్గిర "మే" అనేసి, లోపల కొస్తూ, "ఏవోయ్యబ్బా—అప్పుడే వచ్చేశావా—నీకేం—పక్కనేగా యిల్లు" అంటూ లక్ష్మీదేవి పక్కన కూర్చుంది.

"రెండు రెళ్ళు నాలుగు జడలు" అనుకున్నాడు శేషగిరి యింకొంచెం గోడవారకి జరుగుతూ.

నాలుగు జడలూ కబుర్లలోకి దిగాయి. అక్కడ నుంచి నవ్వుల్లోకి వెళ్ళాయి. ఆ నవ్వులు మహా విపరీతం అవడంవల్ల, రుమాలుతీసి, ముఖం తుడుచుకుంటూ, "కిల, కిలా నవ్వులా—కురిసే తుప్పర్లా" అనుకున్నాడు శేషగిరి. అది తెలుసుకున్న జడలు

పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదీన్నీ, మీ సరియైన చర్యనుగురించీన్నీ మీరు తెలుసుకోనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసిన తేదీల గాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైనపంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.

సగం ధరకంటే తక్కువ

15 రోజులవరకే

10 సంవత్సరములు గ్యారంటీ

స్విస్ మేడ్

వాటర్-ప్రూఫ్



జ్యూయెల్ క్రోమ్	రు. 30.38
జ్యూయెల్ రోల్డు గోల్డు	,, 35.43
15 జ్యూయెల్ క్రోమ్	,, 30.48
15 జ్యూయెల్ రోల్డు గోల్డు	,, 35.53

విరుగని మెయిన్ స్ప్రింగ్‌తో

17 జ్యూయెల్ క్రోమ్	రు. 110.58
17 జ్యూయెల్ రోల్డు గోల్డు	,, 110.63
21 జ్యూయెల్ క్రోమ్	,, 120.68
21 జ్యూయెల్ రోల్డు గోల్డు	,, 130.73

విరుగని మెయిన్ స్ప్రింగ్‌తో

17 జ్యూయెల్ క్రోమ్ క్యాలెండర్	రు. 110.65
17 జ్యూయెల్ రోల్డు గోల్డు క్యాలెండర్	,, 120.70
21 జ్యూయెల్ క్రోమ్ క్యాలెండర్	,, 130.75
21 జ్యూయెల్ రోల్డు గోల్డు క్యాలెండర్	,, 140.80

సైజు 10½ పోస్టేజి రు. 2/-

ASHOK WATCH HOUSE

1/5 BANAJI STREET, BOMBAY 1.

TEL

జాకోబాసన
ప్రేమోపాసన

నవ్వబోయి, ఆ నవ్వుని ఆపుకోబోయి, వంకాయి బుడగలు పేలినట్లు నవ్వాయి. పైనుంచి యిదంతా చూస్తున్న వో బల్లి ఆనందంతో వుబ్బి, తబ్బిబ్బయి, ఎగిరి, దుమికి శేషగిరి నెత్తిన పడింది. "య్యవ్వే" అని కేకేస్తూ, శేషగిరి ఎగిరి, తిరిగి, యథాస్థానంలో పడ్డాడు. ఆడపిల్లలిద్దరూ, ఆరేసి అంగుళాలు ఎగిరి, తమ తమ స్థానాల్లో పడ్డారు. ఈలోగా ఆ బల్లి—తిరిగి గోడమీదికి గంతేంసిది.

"హిహిహి" అంది లక్ష్మీదేవి రుమాలు చాటునుంచి.

"తేలుని వుత్తి కాలితో మట్టేవాళ్ళకూడా బల్లంటే భయవేనోయబ్బా" అంది రెండో దేవి.

"య్యయ్యో" అనుకున్నాడు శేషగిరి కోపంగా.

"ఏవోయ్—అన్నట్టు నీ కోసం ఏవిటి తెచ్చానో తెలుసా" అంటూ ఆ దేవి, జామెట్రీబాక్సు తెరిచి, అందులోంచి ఏవిటో తీసి లక్ష్మీ దేవి చేతిలో పోసింది. అవేవిటో క్రీగంట చూసిన శేషగిరి, "బాదంపప్పులు బలేబలే" అనుకున్నాడు నోరు చప్పరిస్తూ.

"ఏవో—నీకేవేం చెట్లంటే ఎక్కువిష్టం?—తినేవిస్మా" అంది ఆ దేవి మిగిలిన పప్పులు నోట్లో వేసుకుంటూ.

"తినేచెట్లా" అంది లక్ష్మీదేవి నవులుస్తూ.

"అదేలేవో" అందా దేవి అదే పని చేస్తూ.

"మరేం—జామా, కొబ్బరి—బాదం సపోటా నారింజా—"

శేషగిరి టకాల్న ఆ అయిదు పేర్లూ తన నోట్సులో రాసేసుకున్నాడు. ఇంతలో సంధ్యావార్చు పూర్తి చేసుకున్న మేష్టార్లొచ్చారు.

* * *

దీపా లెట్టారు!

"పెట్టి గంటన్నర దాటింది!"

హాస్టల్లో అన్ని రూముల్లోనూ దీపాలు వెలుగుతున్నాయి. బాగా చదువుకుని, బాగుపడదామనే దురాశకల విద్యార్థులు, పుస్తకాలముందర కునికిపాట్లు పడుతూ, "అబ్బా—ఎంత సేపు చదివామే" అనుకుని, నిద్రకు ఉపక్రమించబోతున్నారు. అప్పటికప్పుడే వో గంట నిద్రపోయిన విద్యార్థులు, ముసుగులు తొలగించి, చిరాగ్గా చూస్తూ, "అబ్బ—ఏవిటి రాత్రి తెల్లవార్లూ చదువులూ, దీపాలూ, కొరివి దెయ్యాల్లా" అని తిట్టుకుంటున్నారు.

పన్నెండో నెంబరు రూములో వో మంచంమీద ఒక వ్యక్తి పడుకుని, ధూమపానంచేస్తూ, అవ్యక్తమయిన బాధ పడుతున్నాడు. దాని కొంచెం అసింటా మరో వ్యక్తి పెట్టెమీద కూర్చుని అదే పని చేస్తున్నాడు. బోర్లించిన బక్కెటుమీద కూర్చున్న వ్యక్తి మాత్రం వీలైనన్నిసార్లు బుర్ర గోక్కుంటున్నాడు.

క్షణం నిశబ్దం రాజ్యం చేసింది.

"హతవిధీ—కటకటా, కష్టకాలం వచ్చెకదటా

ఒక మగ పురుషుణ్ణి—ఓ అబల—ఒక్క రోజులో అనగా ఏడు గంటల వ్యవధిలో, యింతగా ఏడిపించిందంటే ఇది నా పుస్తకంలో చేరని వింత—దుర్భరం'' అన్నాడు బక్కెట్టుమీద నరసింహం.

''పెట్టే పెట్టారుగానీ, మా చెడ్డ మంచి పేరు పెట్టారురా. వీడి ఖర్మలే. ఆ బల్లి వీడిమీద వాళ్ళంటగా పడడం'' అన్నాడు పాపారావు పెట్టిమీంచి లేచి, పచార్లు చేస్తూ.

''వాజమ్మా—దీనికి ప్రతీకారం ఆలోచించేది పోయి వాళ్ళని మెచ్చుకుంటావేం—' అన్నాడు నరసింహం.

మళ్ళా ముగ్గురూ ఆలోచనలో పడ్డారు.

* * *

కాలేజీలో బల్లి గోల బుల్లి బుల్లిగా ప్రారంభమై, వారం తిరిగేసరికల్లా పెచ్చు రేగి, ఏనుగంతలావై కూర్చుంది. సద్దుమణుగుతుందన్న దురుద్దేశంతో శేషగిరి వో వారం శలవు పెట్టి చూశాడు. ''ప్చ్'' లాభం లేకపోయింది. పైగా, ప్రయివేటు వేళల్లో స్వయాన్నా లక్ష్మీదేవే అనడంవల్ల, అని వప్పుకోడంవల్లా, శేషగిరి మరీ డీలాఅయిపోయి, కర్తవ్యం తోచక నరసింహం చేతులు పట్టుకుని, ''ఇవి కాళ్ళుకావు—వసుదేవుడంతటి వాడే పట్టుకున్నాడు'' అన్నాడు బాధతో.

''పిల్లేదురా''

''మా బాబుగా''

''ప్చ్—పిల్లేదంటే నీకాదూ, నా కవతల డబ్బిచ్చే కేసులు చాలా వున్నాయి.''

''మా బాబుగా, అలా అనక—యిందా యిది వుంచుకో.

''ఏవిటీ—పంచ పాండవుల్ని కూడా చదివించవ్'' అన్నాడు నరసింహం విసుక్కుని డబ్బు లెక్కపెడుతూ. వెనువెంట, ''సరేలే. ఆలోచిస్తాను ఓ కాగితం, పెన్నూ యిలా పట్రా'' అన్నాడు. శేషగిరి నోటు పుస్తకం, పెన్నూ యిచ్చాడు. నోట్సులో తెల్లకాగితంకోసం పర్యవేక్షణ ప్రారంభించిన నరసింహం కళ్ళు దేన్నో చూశాయి.

మళ్ళీ—మళ్ళీ మళ్ళీ– చూశాయి !!

''ఇవేవిట్రా'' అన్నాడు నరసింహం, శేషగిరి మీదపడుతూ. అది చూసిన శేషగిరి ఆనందంతో, సిగ్గుతో, మహాచచ్చిపోయి, చొక్కా, కాలరు నవులుతూ, విషయం చెప్పాడు.

''ఏయ్! నా చొక్కా కాలరు నవుల్తా వేవిట్రా'' అంటూ నరసింహం కాలరు లాక్కున్నాడు. తప్పు గ్రహించిన శేషగిరి ఆ కాలరు వదిలేసి, తన కాలరు పట్టుకున్నాడు. నరసింహం, ఆలోచనలో పడిపోయి సిగరెట్టు ముట్టించాడు. ఐదు సిగరెట్ల కాలం ఆలోచించాడు.

''ఆ—ఓ అయిదు రూపాయలిస్తే నీకు మీ లక్ష్మీదేవి అర్థాంగి అయ్యేలా చేస్తాను'' అన్నాడు ఆరో సిగరెట్టు అంటిస్తూ. ఆ మాట వింటూనే శేషగిరి పాదాక్రాంతుడై, ''బాబ్బాబు, ఆ పని కనక చేస్తే నీకు మంచి బట్టలు పెడ్తాను. ప్రస్తుతం మాత్రం నా దగ్గర అయిదు లేదు. ఈ రెండూ జమకట్టుకో'' అంటూ జేబులోంచి రెండు రూపాయలు తీసి అందిచ్చాడు.

ప్రతివారం ఆంధ్రదేశమంతటా లక్షలమంది ఆంధ్ర సచిత్ర వారపత్రికను చదివి ఆనందిస్తూ ఉంటారు. మీ స్థానిక ఏజెంటు ద్వారా చందాదారులయితే మీ కాపీ మీకు వారం వారం నిశ్చయంగా చేరగలదు.



జాకో బాసన ప్రేమోపాసన

"ముఖంచూడు—మళ్ళీ అక్షాధికారివి, అందమైనపిల్లతో వివాహం కుదర్చబోతుంటే రెండు రూపాయలు బజానా యిస్తావ్రా" అంటూ నరసింహం విసుక్కున్నాడు.

"బాబ్బాబు. ఈ వారంలోపు కట్టేస్తా" అన్నాడు శేషగిరి.

"ఆ—అయితే—మీ మందారం—అదే లక్ష్మీదేవిని ఈ క్షణంనుంచీ 'జాకో బాసన' అని పిలు" అన్నాడు నరసింహం.

"జాకోబాసనా!—అదేవిట్రా" అంటూ శేషగిరి చటుక్కునలేచి నిలబడ్డాడు.

"అది తర్వాత చెప్తా—ఎదురు ప్రశ్నలు వెయ్యక చెప్పినట్టు చెయ్యి" అన్నాడు నరసింహం.

* * *

అదే, నాటి కాలేజీలో శేషగిరి నోరు తడారి, శోష వచ్చేదాకా 'జాకో బాసన' నామజపం చేశాడు. ఫలితం పూర్ణానుస్వారం అయినందువల్ల ఆ సంగతి ఇంటర్వెల్లులో నరసింహానికి నివేదించాడు. నరసింహం అర సిగరెట్టుకాలం ఆలోచించి, "నడు" అంటూ సైకిలుషెడ్డుకేసి పరిగెత్తాడు. శేషగిరి కూడా పడ్డాడు. ఆ పక్కనే వేరే వసూళ్ళు చూసుకుంటున్న పాపారావు వెంటపడ్డాడు. ముగ్గురూ సైకిలుషెడ్డు చేరారు. నరసింహం మరో సిగరెట్టు కాల్చ నారంభించాడు.

మొదటి గంట కొట్టారు.

రణగొణ ధ్వని బయలు దేరింది. జనం గుంపులు, గుంపులుగా క్లాసుకు బయలుదేరారు. గరల్సురూము లోంచి గుంపులు బయటికి వచ్చాయి. లక్ష్మీదేవి సపరివారంగా బయలుదేరింది.

"రెడీ" అన్నాడు నరసింహం సిగరెట్టు పారేస్తూ.

పరివారం దగ్గిర పడుతోంది. పడింది. గమ్మున నరసింహం వికటాట్టహాసం చేస్తూ, "హారి శేషగిరీ—ఈ కాకినాడనుంచి వచ్చినమ్మాయికి జాకో బాసన అని ఎంత చక్కని పేరు పెట్టావురా—" అంటూ శేషగిరి భుజం విరిగి ముక్కలయ్యేలా కొట్టాడు. శేషగిరి ఆశ్చర్యంతో రెపరెపలాడాడు. ఆ పేరు పొద్దున్నుంచీ ఓ మాదిరిగా వినడంవల్ల లక్ష్మీదేవికి తననిగురించి అన్న అనుమానం ధృవపడింది. పరివారం వెనక్కిచూసి, ఆమెకేసి చూశారు. కాకినాడ లక్ష్మి తలవంచుకుంది. బృందం నడిచి వెళ్ళిపోయింది. "ఆఁ ఫరవాలే"అన్నాడు నరసింహం. అదేనాటి సాయంత్రం నరసింహం మరో కొన్ని విషయాలు చెప్పి, "వెర్రి వెధవాయ్! ప్రయివేటులో ఆ పిల్ల నిన్ను బల్లి అన్నప్పుడే అను, యాగీ మాత్రం చెయ్యకు పాపం" అన్నాడు. శేషగిరి తల ఆడించాడు.

ఆ మర్నాడు రివాజు వేళకి ప్రయివేటుకి వెళ్లేసరికల్లా లక్ష్మీదేవితల్లి వీథి గుమ్మంలో ఎదురు అయ్యింది. వెంటనే 'నమస్కారం అత్తయ్యగారూ' అనేద్దామనుకుని, బాగుండదుటే అని అట్టే వూరుకున్నాడు శేషగిరి. ఆవిడే పలకరించింది.

"నాయినా, అల్లా కూరలవాణ్ణి కుంచెం యిలా కేకేయగలవా" అందావిడ.

ఆనందంతో శేషగిరి దిగ్గున పరిగెట్టుకెళ్ళి, కూరలవాణ్ణి పిలిచి, పట్టుకొచ్చి, వంకాయలు బేరం చేసి, పుచ్చులు ఏరి మరీ సహాయం చేశాడు.

మరోనాటి ప్రాతఃకాలసమయంలో ప్రయివేటుకని వచ్చి, అంతకన్నా అలవాటు చొప్పున అవతలి వాటాకేసి చూస్తూ, నడుస్తున్న శేషగిరి కాలికి ఏదో తగిలింది. "ఏమ్టి" అని వంగి చూశాడు.

"లక్ష్మీదేవి తమ్ముడు!"

"బ్రే—నా నోము ఫలం" అనుకున్నాడు వెంటనే. ఆ పిల్లాడు పీతైనంతమట్టిని తిని, మిగతాది వళ్ళో దాచుకుని, నవ్వుకుంటున్నాడు. చప్పున శేషగిరి బుర్ర మెరిసింది. "యాయ్—బెబ్బే—తూతూతూ" అని అరుస్తూ, పిల్లాడిమీదున్న మట్టిని, దులిపి, అతన్ని ఎత్తుకున్నాడు. కుర్రాడు బావురుమన్నాడు. అది విని పిల్లాడితల్లి యివతలకొచ్చి, "ఏవయ్యింది నాయినా" అంది. శేషగిరి బుర్ర చురుగ్గా పని చేసింది.

"చూడండి! మన బాబు! నే నొచ్చేసరికల్లా రోకలిబండను నోట్లో పెట్టుకోబోతున్నాడు. సమయానికొచ్చాను గాబట్టి సరిపోయింది. ఆ రోకలి బండను బైట పారేశాననుకోండి—అది వేరే విషయం' అన్నాడు దూరం ఆలోచించి. పిల్లాడి తల్లి బోలెడు ఆనందించి, "బాబోయ్! సమయానికి దేవుల్లా వచ్చావు గాబట్టి సరిపోయిందికాని—లేకపోతే పిల్లాడీపాటికి ఏమయ్యేవాడో—నాయిన్నాయినా—వాణ్ణి కొంచెం అలా అరుగుమీద కూర్చోపెడుదూ—నాది మడిబట్ట" అందావిడ. శేషగిరి దూరం ఆలోచించి, "ఎబ్బే—సావిట్లో కూర్చోపెడ్తాను. అరుగుమీద అయితే—కింద పడిపోవచ్చు" అంటూ ఆవిడ ననుసరించి లోపలికి వెళ్ళాడు.

"అలా కూర్చోపెట్టు నాయినా" అందావిడ.

శేషగిరి కుర్రాణ్ణి దించి, చుట్టూచూసి, "చ్చ" అనుకుని, బయటికి వచ్చేసరికి నేలమీద లక్కపిడత కనబడింది. అది పుచ్చుకుని, ద్విగుణోత్సాహంతో—మళ్ళీ లోపలి కెళ్ళాడు. ఈసారి కుర్రాడు ఒంటరిగాలేడు. వాళ్ళక్క పక్కనున్నాడు! శేషగిరి గుండె దడదడలాడింది. లక్ష్మీదేవి చంగున లేచి నించుంది. "లక్కపిడత" అంటూ శేషగిరి—దాన్ని నేలమీదపెట్టి గుమ్మంకేసి రెండడుగులు వేశాడు.

> "అవును నాకు డబ్బు ఖర్చు పెట్టడమంటే ఇష్టమేనని ఒప్పుకుంటాను! కాని నేను చేసే దుబారా ఇంకొక్కటి చెప్పండి!" అన్నది రామారావుగారి భార్య కోపంగా.
>
> ఎ. ఇ. శర్మ (కోలవెకుంట్ల)

"బల్లి" అంది లక్ష్మీదేవి చిన్నగా నవ్వుకుంటూ. శేషగిరి క్రాపులో వెంట్రుకలన్నీ కోపంతో నిక్కబడ్డాయి. "జాకో బాసన—జాకోబాసన" అన్నాడు ధైర్యంచేసి. లక్ష్మీదేవి ముఖం లక్కపిడతంత అయిపోయింది. ఇంకోసారి కూడా 'జాకో బాసన' అనేసి, యింతలో యింటావిడ రావడంతో వీథ ప్రముఖ్డై వెళ్ళిపోయాడు.

* * *

మరోనాటి వుదయం ప్రయివేటుకి వెళ్ళాక, పక్కింటి పిన్నిగారి—కాదు—అత్తయ్యగారి కొడుక్కి కుంచెం అనారోగ్యం చేసినట్టు తెలిసింది. ఆనాడు లక్ష్మీదేవి ప్రయివేటుకి రాలేదు. శేషగిరి మనస్సు అయినవాణ్ణి వదిలేసి, అవతలివాటాలోకి పరుగెట్టింది. ప్రయివేటు పూర్తిఅయ్యాక, తన మనస్సునూ, దాంతోపాటు మరో మనస్సునూ జమిలిగా తెచ్చుకుందామన్న సదుద్దేశంతో పక్కవాటాలోకెళ్ళాడు. సావిట్లో ఎవ్వరూలేరు. చిన్నగా దగ్గాడు. "హువ్వాచ్చి" అని తుమ్మాడు. ఆనక బూటుకాలు శబ్దంచేసి, తప్పు గ్రహించి, చప్పున బయటికెళ్ళి బూట్లు వదిలేసి, లోపల కొచ్చాడు. ఇంటావిడ యివతల కొచ్చింది.

"అదే—మన బాబుకి వంట్లో బాగుండలేదట్నో" అన్నాడు శేషగిరి చప్పున. "మరే నాయినా" అందావిడ శేషగిరిని ఆహ్వానిస్తూ. ఇంటావిడతో శేషగిరి పక్కగావున్న రూములోకి ప్రవేశించాడు. ఆ గదిలో కిటికీ వార వేసిన మంచంమీద 'బాబు' వున్నాడు. మంచం పక్కన కుర్చీ—కుర్చీమీద......"హే" అనుకున్నాడు శేషగిరి. శేషగిరి రాకనుచూసి, ఆమె చప్పున లేచి నించుంది.

"హారె—కుర్రాడికి చలిగాలికాదూ" అంటూ శేషగిరి గమ్మున కిటికీకింద రెక్కలు వేశాడు. ఇంటావిడ శేషగిరి తెలివికి అబ్బురపడింది. "కూర్చో నాయినా" అంది. నాయిన కూర్చున్నాడు. కాస్సేపు యోగ, క్షేమ రామాయణాలు మాట్లాడి హాయిగా, శలవు తీసుకుని, రూముకు చేరుకుని కులాసాగా ఆనందించాడు.

* * *

శేషగిరి అదృష్టంకొద్దీ ఆ 'బాబు'కి జ్వరం వో వారం వుంది. ఈవారం శేషగిరి బాహాటంగా వాళ్ళింటికివెళ్ళి అలవాటు చేసుకున్నాడు.

మరోవాడు ఆదివారం అన్న విచక్షణాజ్ఞానం లేకుండా శేషగిరి ప్రయివేటు మేష్టారి పక్కింటికి వెళ్ళాడు. అరుగుమీద కూర్చుని, పేపరు చదువుతున్న ఒకాయన, "ఎవరు కావాలి—వూ" అన్నాడు. శేషగిరి గుండె టకటకలాడుతూ, "మావఁగారు కాబోలు" అంది. ఈలోగా ఆయన మరోసారి అదే ప్రశ్నవేసి, కళ్ళజోడు తీసి చూశాడు. 'పారిపోతేనో' అనుకున్నాడు శేషగిరి. ఇంతలో ఆపద్బాంధవిలా యింటావిడ వచ్చింది. వస్తూనే, "రావోయ్! అలా నించున్నావేమిటి" అంటూ ఆహ్వానించి, శేషగిరిని ఆయనకి పరిచయం చేసింది. కబుర్లు రాజుకున్నాయి.

"ఆహా—మీ నాన్నగారి పేరేవిటన్నావ్" అన్నా డాయన. శేషగిరి పేరు చెప్పాడు.

"ఏం ఏవన్నావ్"

పని కూడా చెప్పాడు.

"ఏవూరన్నావ్"

అదీ చెప్పాడు.

"ఆహా. . . . ." అన్నాడాయన తల పంకిస్తూ.

"అయితే—మల్లప్రాజుగారు మీ కేవవుతారు" అంది యింటావిడ. శేషగిరి అదీ చెప్పాడు.

"హా—అలాగా" అంటూ ఆవిడ భర్తకేసి తిరిగి, "విన్నారూ—మీకు గుర్తుందా మల్లప్రాజుగారు ఆ— అలా చూస్తారేవండి—మీసాల మల్లపు రాజండి—ఆయన—గుర్తుందా. ఆ—ఆయన పెద్ద అల్లుడు బుల్లిరాజుగారు—మా మేనమామకి సాక్షాత్తూ ఒక వేలు విడిచిన మేనత్త కొడుకు" అని, మళ్ళీ శేషగిరికేసి చూస్తూ, "అలాగా, చెప్పావుకాదు. మనం మనం కావాల్సినవాళ్ళం" అంది. చుట్టరికానికి బెంబేలయిపోయిన శేషగిరి, గుండె నిబ్బరం చేసుకుని, "హి" అని సకిలించి, "నాక్కావల్సిందీ అదేగా" అనుకున్నాడు. పక్కగదిలోంచి కుసంన్కున్నన్న ఆడ నవ్వు వినపడింది.

అలా అలా కబుర్లు ప్రారంభమయ్యి పదకొండును చేరాయి.

"భోంచేసి వెళుదుగానిలే" అందింటావిడ 'వెళ్తానండి' అని లేచిన శేషగిర్ని వుద్దేశించి.

"ఫరవాలేదులే. ఆలస్యం ఎలాగా అయ్యిందిగా" అన్నారింటాయన. తత్ఫలితంగా భోంచేసి, శేషగిరి మిట్టమధ్యాహ్నానికల్లా రూముకు చేరి సాయంత్రందాకా ఆనందించాడు.

* * *

ఆనాటినుంచీ మరింత చనువుగా లక్ష్మీదేవి వాళ్ళింటికి వెళ్ళడం అలవాటు చేసుకుని, అంతకన్నా విరివిగా ఆమెను 'జాకో బాసన' అనడం అలవర్చుకున్నాడు.

మొదట్లో ఏదోలే అనుకుని వూరుకున్నా, లక్ష్మీదేవికి జాకో బాసనంటే ఏవిటో తెలుసుకోవాలని కుతూహలం పుట్టి, అది పెరిగి పెద్దదై, కోర్కె పాటి లావయ్యింది. ఒకనాడు యింటికి వచ్చిన శేషగిరిని అదే విషయం "అడుగుదాం, అడిగేద్దాం" అనుకుంటూ ఆమె సావిట్లోకి వచ్చింది. శేషగిరి తలెత్తిచూసి, "ఏం జాకో బాసనా, ఏవి కథ" అనేసి, చప్పున తనదృష్టి కుర్రాడివైపు తిప్పేశాడు. కుర్రాడు నవ్వేశాడు.

"హన్న జాకోబా. . . ."

"భళ్లి" అంది లక్ష్మీదేవి కసిగా.

"భళ్లిట—బళ్లి—ప్చ్ జాకో బాసనంటే—ఆ పేరులో ఎంత యిది వుంది" అన్నాడు శేషగిరి స్వగతంగా, ఆ యిది ఏవిటో తనకే తెలియక. లక్ష్మీదేవి చిన్నపుచ్చుకుంది. వచ్చిన పని గుర్తు తెచ్చుకుంది. అనక గొంతు సవరించుకుంది.

"అలా నన్ను ఏడిపిస్తే మీకేం వస్తుంది" అంది.

అనుకోని సంఘటనకు శేషగిరికి పలకమారింది. నెత్తిమీద దబదబా బాదుకున్నాడు. కాని, నుశిక్షితుడవడంవల్ల వెంటనే తేరుకుంటూ, "నన్ను — బళ్లి అంటే మీకేం వస్తుంది—నేమా ఏడవగలను" అనేశాడు. అంతమూడ్‌లోనూ లక్ష్మీదేవి నవ్వేసింది. "బాగుంది" అనుకున్నాడు శేషగిరి.

"నాది తప్పే" అందామె రాజీ కొస్తూ.

"నాదీ తప్పే" అనేశాడు శేషగిరి.

ఓ నిముషం పావు నిశ్శబ్దం.

"జాకోబాసనంటే ఏవిటో చెప్పరూ" అందామె.

"నాకు తెలీ—హ్వా నే జెప్పన్" అన్నాడు శేషగిరి తప్పు దిద్దుకుంటూ.

ఇంతలో యింటావిడ కాఫీ పట్టుకొచ్చియిస్తూ, "తాగు నాయినా" అనేసి వెళ్ళిపోయింది. పక్క గదిలోకి వెళ్ళిపోయిన లక్ష్మీదేవి మళ్ళీ యివతలకొస్తూ "చెప్పరా" అంది. శేషగిరి ఆనందంతో మొగ్గలు వేశాడు.

"చెప్తే నాకేవిస్తారు?" అన్నాడు. లక్ష్మీదేవి సిగ్గుతో మిలమిల్లాడిపోయింది. ఇంతలో యింటావిడ మళ్ళీ వస్తూ, "కాఫీలో పంచదార చాలిం:..అరే ఇంకా తాగలేదటోయ్. ఏదిలాతే—మళ్ళా వేడిచేసి యిస్తా" అని గ్లాసు పట్టుకెళ్ళిపోయింది.

* * *

ఆనాటి సాయంత్రం నరసింహాన్ని శేషగిరి వాటేసుకుని, "బాబ్బాబు, జాకో బాసనంటే ఏవిటో చెప్పు—నా పరువుపోతోంది" అన్నాడు. నరసింహం క్షణం ఆలోచించి, పరిస్థితుల గతులన్ని ఆకళింపు చేసుకుని, తల పంకించాడు.

"సుముహూర్తం సమీపిస్తోంది. అది వేరే సంగతి. ముందు పాత బాకీ అయిదూ—ఇప్పుడు అక్షరానికి రూపాయీ కలిపి పది హేనూ, అంటె రెండు పది రూపాయల నోట్లు యివ్వు" అన్నాడు.

"చచ్‌—ఏవిటా వేలంపాట. లెక్కలు బొత్తిగా రావా నీకు. పాత బాకీ మూడూ, యిది అయిదు కలిసి ఎనిమిది అవుతాయి. పది తీసుకో నాకు చెప్పు" అంటూ శేషగిరి పది రూపాయలు యిస్తూ, నరసింహం గెడ్డం పట్టుకున్నాడు.

"ప్రేమికులకు యిదో లెక్క. అందులో వరించిన ఆమెను వివాహం మాడబోతున్నావ్" అంటూ అసలు రహస్యం చెప్పేశాడు.

"హర్నీ—యిదా" అంటూ శేషగిరి తన ఆశ్చర్యాన్ని నరసింహం నడ్డిమీద చూపించాడు.

"తన్నుకి రూపాయి అవుతుంది" అన్నాడు నరసింహం నడుంవంచి. శేషగిరి అక్కై వుండిపోయాడు.

* * *

"చెప్తే చెప్పారు. లేకపోతే మా గడప తొక్కద్దు' అంది లక్ష్మీదేవి పంతంగా.

"నేను తొక్కుతాను. మా మల్లపురాజుగారి అల్లుడు మీ అమ్మగారి మేనల్లుడికి. . . .

లక్ష్మీదేవి ఫక్కున నవ్వేసింది.

"హాత్తెరీ—నే చెప్పను.చెప్తే—నాకేం యిస్తారు" అన్నాడు శేషగిరి ద్విగుణీకృత వుత్సాహంతో. లక్ష్మీదేవికి సిగ్గు ముంచుకొచ్చి, ఏవీ మాట్లాడలేక, సిగ్గు అభినయించి, వోణీ చెంగు నోట్లో పెట్టుకుని, తర్వాత వేలుకు చుట్టుకునీ, సిగ్గును విరూపించి, నవ్వుకుంటూ వెళ్ళిపోయింది.

* * *

లక్ష్మీదేవి తండ్రి — దశరథరామయ్యగారు ఓ మాదిరి స్థితిపరుడైనా అర్థికశాస్త్రం బాగా చదవడంవల్ల ఖర్చువంతుడుకాదు. పైగా దూరదృష్టికలవాడు. దాన్ని పోగొట్టడానికి డాక్టరు సలహా యిచ్చాడు. కాని, కళ్ళజోడు కొని పెట్టుకున్నా దూరదృష్టి పోలేదు సరికదా, యిటీవల అది ఎక్కువయ్యింది కూడా. ఆయన దానికేవీ చింతించలేదు. రెండురెళ్ల నాలుగు" అనే లెక్కలు ఆయనకు బాగా తెలుసు.

* * *

కొన్ని రోజులు దొర్లి, ఒకరోజు అడ్డురావడంతో ఆగిపోయాయి. ఆరోజు "మేం వస్తున్నాం" అంటూ శేషగిరి తండ్రివద్దనుంచి ఓ టెలిగ్రాం వచ్చింది.

రానే వచ్చారు.

శేషగిరికి ఎందుకొచ్చారో అర్థంకాక, అడగలేక వూరుకున్నాడు. సాయంత్రం అయ్యింది.

"ఏరా చదువెలా సాగుతోంది" అన్నారాయన.

శేషగిరి వినయ విధేయతలతో, "బానే" అన్నాడు.

"ఆహా" అని, ఆయన, "దశరథ రామారావుగారి యిల్లెక్కడరా" అన్నారు. శేషగిరి వులిక్కిపడ్డాడు. "ఆయన మొన్న మనింటి కొచ్చారుతే" అన్నాడాయన.

"ఆ పిల్ల—అదే. వాళ్ళకి అమ్మాయి వుందట. చూద్దావని వచ్చాం. రా—నిన్నూ చూసినట్టు వుంటుందీ, అదీ అవుతుందని" అంది శేషగిరి తల్లి.

"హతేభుతం" అని లోపల అనుకోబోయి, పైకే అనేశాడు శేషగిరి. వెనువెంట కుక్కిన పేనులా సిగ్గుతో ఒరిగిపోయాడు.

"వెర్రి బాగుల వెధవ" అనుకుంది యిల్లాలు.

"ప్రయోజకుడయ్యాడు" అనుకున్నా రాయన.

* * *

దరిమిలాను, పెళ్ళి చూపులయ్యాయి. తాంబూలాలు, పుచ్చుకున్నారు. ముహూర్తం పెట్టించారు. రోజులు దొర్లి ముహూర్తంరోజు దగ్గిర కొచ్చింది. ముహూర్తం వచ్చింది.

"ఫెళ్లున పెళ్ళయిపోయింది."

"హానందం" అనుకున్నారు నరసింహం, పాపారావులు కొత్త బట్టలు చూసుకుని.

* * *

"జాకోబాసనంటే యిప్పుడు చెప్పకుండా, ఎలా తప్పించుకుంటారు?" అంటూ లక్ష్మీదేవి శేషగిరి కాలరు సాగదీసింది. "జన్మ తరించింది" అనుకున్నాడు శేషగిరి. వెనువెంట, "నీ కిష్టమయిన తినే చెట్ల పేర్లు చెప్పు" అన్నాడు నవ్వుతూ, ఆమె చెప్పింది.

"అన్నిటి మొదటక్షరాలూ కలుపుకుంటే— జాకోబాసన వస్తుంది జాకోబాసనా—" అని, "దీర్ఘాలు సమయోచితాలు" అన్నాడు. లక్ష్మీదేవి ఆశ్చర్యపోయింది. ఆశ్చర్యంనుంచి తేరుకుంటూ, "హలా గాండి, బళ్లిగారూ" అంటూ పారిపోబోయి, శేషగిరి చేతిలో చిక్కిన తన జడకోసం ఆగిపోయింది.

జడ వూడిరాకుండా మనిషే దగ్గిరకు వచ్చినందువల్ల, "హా—నిర్ఘుం జడ" అనుకున్నాడు శేషగిరి. లక్ష్మీదేవినవ్వుతూ—"ఏవండీ—బ. . . . ."అంది.

"ఆ—ఏవండీ జాకో బాసనగారూ" అన్నాడతను ఆమెను దగ్గరగా తీసుకుంటూ. ఇద్దరూ కిలకిల్లాడారు.

గగనాన్న నెలరేడు గగనం చాటుకుపోయాడు.★